క్లుప్తంగా

నేడు జల్‌పల్లిలో ఇఫ్తార్ విందు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ రాయల్ కాలనీలోని బాలా గార్డెన్‌లో ఆదివారం నిర్వహించనున్న ఇఫ్తార్ విందుకు మంత్రి సబితా రెడ్డి హాజరు కానున్నారని బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు కైసర్ బామ్ తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులందరూ రావాలని కోరారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

తుక్కుగూడ: బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మున్సిపాలిటీ కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు హాజరుకానున్నారు. ఆత్మీయులంతా హాజరై సభ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో కంది పప్పు విక్రయం


పాండు యాదవ్

మహేశ్వరం: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నాణ్యమైన కంది పప్పు బ్యాగులు విక్రయిస్తున్నామని చైర్మన్ మంచె పాండు యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇటీవల తాండూరు కంది పప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఆసక్తి కలిగిన వినియోగదారులకు తాండూరు కంది పప్పును 10 కిలోల బ్యాగు రూ.1,400, 25 కిలోల బ్యాగు రూ.3,200 ధరలో అందుబాటులో ఉందన్నారు. ఆసక్తి కలిగిన వారు కొనుగోలు చేయొచ్చని సూచించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్


హనుమాన్ ఆలయంలో పూజలు

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతందని జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లిలో వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన పూజలకు అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, పూజలు, అర్చనలు, హనుమాన్ చాలీసా పఠనం, హనుమాన్ గీతాలాపన, భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సుధీర్‌రెడ్డి నర్సింహగౌడ్, కేశవులుయాదవ్, పర్వతాలు, రామకృష్ణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పూలే విగ్రహావిష్కరణకు ఎంపీకి ఆహ్వానం


ఆర్.కృష్ణయ్యను సన్మానిస్తున్న వెంకటేశ్ తదితరులు

కడ్తాల్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జ్యోతీబాపూలే విగ్రహావిష్కరణకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్యను ఆహ్వానించారు. శనివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్ ఎంపీని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పక హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యయాదవ్, విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ భాస్కర్, మల్లేశ్‌గౌడ్, నిరంజన్, లక్ష్మయ్య, సుధకార్‌గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దగ్ధం

కడ్తాల్: గడ్డలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వెలుగురాళ్ల తండాకు చెందిన ఓ రైతు నేరేళ్ల కోలు తండా నుంచి పశుగ్రాసం కొనుగోలు చేసి తీసుకువస్తుండగా మార్గమధ్యలో విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్ దగ్ధమైంది. డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. స్థానికులు మంటలార్పేందుకు యత్నించిన సాధ్యం కాలేదు. ఇప్పటికైన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ తీగలను సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదాయ వనరులపై దృష్టి

- అభివృద్ధికి పెద్దపీట వేసేందుకు కసరత్తు
- తుక్కుగూడ బడ్జెట్ రూ.25.71 కోట్లు


తుక్కుగూడ కౌన్సిల్ సమావేశం (ఫైల్)

తుక్కుగూడ: మున్సిపాలిటీ ఆదాయ వనరులపై అధికారులు దృష్టి సారించారు. ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్ను, వాణిజ్య సంస్థల పన్ను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రానున్న గ్రాంట్స్ కలుపుకొని మొత్తం రూ.25.71 కోట్ల బడ్జెట్‌ను అంచనా వేశారు. ఈ బడ్జెట్‌ను గత నెల 24న మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిల్ ఆమోదించిన విషయం విదితమే.

ఆదాయ అంచనాలు ఇలా..
15వ ఆర్థిక సంఘం రూ.కోటి, పట్టణ ప్రగతి రూ.కోటి 80 లక్షలు, ఎస్‌ఎఫ్‌సీ రూ.50 లక్షలు, స్వచ్ఛ భారత్ రూ.30 లక్షలు, గ్రీన్ బడ్జెట్ కోటి 63 లక్షలు, ఆదాయ పన్ను ద్వారా రూ.5 కోట్ల 50 లక్షలు, ట్రేడ్ లైసెన్స్ ద్వారా రూ.14 లక్షలు, మున్సిపాలిటీ భవనాల ద్వారా రూ. 22 లక్షల ఆదాయ వనరులను అంచనా వేశారు.

సంవత్సరం	బడ్జెట్
2020-21	రూ.20.33 కోట్లు
2021-22	రూ.24.35 కోట్లు
2022-23	రూ.29.65 కోట్లు
2023-24	రూ.25.71 కోట్లు

బడ్జెట్ కేటాయింపులు ఇలా..
2023–24 సంవత్సరానికి గాను తయారు చేసిన 25.71 కోట్ల అంచనా బడ్జెట్‌లో మున్సిపాలిటీ పరిపాలన సౌలభ్యంతో పాటు, పలు అభివృద్ధి పనులకు పెద్దపీట వేశారు. ఇందులో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనుల కోసం రూ.7.26 కోట్లు, సిబ్బంది వేతనాలకు రూ.3 కోట్ల 50 లక్షలు, గ్రీన్ బడ్జెట్ రూ.కోటి 63 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.98 లక్షలు, పరిపాలన నిర్వహణ కోసం రూ.2 కోట్ల 9 లక్షలు, మిగులు బడ్జెట్ కింద రూ.2 కోట్ల 25 లక్షలను కేటాయించారు.

5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



మున్సిపాలిటీలో ఆదాయ వనరులు, ఖర్చులను దృష్టిలో ఉంచుకొని రూ.25 కోట్లకు పైగా 2023–24 వార్షిక బడ్జెట్‌ను రూపొందించాం. మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేశాం. ప్రజలు స్వచ్ఛందంగా ఆదాయ పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి. ఈ నెల 30వ వరకు ఉన్న ఆదాయ పన్నుపై ఉన్న 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి.
– బి.వెంకట్రామ్ మున్సిపల్ కమిషనర్ తుక్కుగూడ

అక్రమ అరెస్టులకు భయపడం

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి


బోయపల్లి రాఘవేందర్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

బడంగ్‌పేట్: అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులను శనివారం ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని ఏలుతున్న మోదీ, రాష్ట్రాన్ని శాసిస్తున్న కేసీఆర్ ఇద్దరు కలసి నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మోదీ, కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు కన్నీళ్లే మిగిలాయని ధ్వజమెత్తారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ అభివృద్ధి పనులు ప్రారంభించాలంటే ప్రతిపక్ష నాయకులను నిర్బంధించాలని కంకణం కట్టుకున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికలో కేంద్రంలోని బీజేపీకి, ఇటు రాష్ట్రంలోని బీఆర్‌ఎస్‌కు ప్రజలు, నిరుద్యోగులు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మానవత్వం చాటుకున్న మీర్‌పేట సీఐ


పోలీస్ వాహనంలో గర్భిణిని పరీక్ష కేంద్రానికి తీసుకెళ్తూ..

మీర్‌పేట: ఎస్‌ఐ పరీక్షకు హాజరైన ఓ గర్భిణిని తన వాహనంలో కేంద్రం వద్ద దించి మీర్‌పేట సీఐ మహేందర్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. శనివారం మీర్‌పేట టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్‌ఐ తుది రాత పరీక్షకు ఓ గర్భిణి హాజరైంది. ఓ వైపు ఆలస్యం కావడం.. మరో వైపు లోపలికి నడిచి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న మహిళను అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి గమనించారు. వెంటనే తన వాహనంలో ప్రధాన గేటు నుంచి పరీక్ష కేంద్రం వరకు దించారు. ఈ సందర్భంగా సీఐ చర్యలను పలువురు ప్రశంసించారు.

ఘట్టుపల్లి ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు


ఘట్టుపల్లి వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మహేశ్వరం: మండల పరిధిలోని ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి, అమీర్‌పేట్‌లో సీతారాంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో స్వామివారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో దంపతులు సత్యనారాయణ వ్రతాలు చేశారు. శనివారం కావడంతో మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి దర్శించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ధర్మకర్తలు, ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టీలు కోరుపోలు రఘుమారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అమీర్‌పేట్ అంజనేయస్వామి అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్, ఆలయం పూజారి తొండుపల్లి సంతోష్‌శర్మ, వీరేశం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

కామ్రేడ్ గౌస్ స్థూపావిష్కరణ


కుర్మల్‌గూడలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి పురుషోత్తం

బడంగ్‌పేట్: అమరజీవి కామ్రేడ్ ఎండీ గౌస్ స్థూపావిష్కరణ, అలాగే.. వరంగల్ జిల్లా కొత్తూరు గ్రామంలోని రాయపర్తిలో జరిగే ద్వితీయ వర్ధంతి మహాసభను విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడలోని పార్టీ కార్యాలయంలో అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన కామ్రేడ్ ఎండీ గౌస్ అమరజీవి అని కొనియాడారు. సమాజానికి, పేద ప్రజలకు చేసిన ఆయన సేవలను గుర్తుంచుకునేలా పార్టీ ఆధ్వర్యంలో స్తూపం నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిడబ్ల్యూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పి.సంధ్యారాణి, ఉపాధ్యక్షురాలు స్వరూప, ఎంసీపీఐయూ బాలాపూర్ మండల కార్యదర్శి జి.కృష్ణ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా ఉంటాం


మందమల్లమ్మ చౌరస్తాలో కాగడాల ప్రదర్శన చేస్తున్న వైఎస్సార్ టీపీ నాయకులు

మీర్‌పేట: వైఎస్సార్ టీపీ రాష్ట్ర యువజన విభాగం అర్డినేటర్ సుమన్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మీర్‌పేట మందమల్లమ్మ చౌరస్తాలో నిరుద్యోగుల పక్షాన కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్‌గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు నిరుద్యోగులకు న్యాయం చేయలేదన్నారు. భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో తాళ్ల అఖిలేశ్‌గౌడ్, పల్లె దినేష్, చింటు, టీవీఎస్.రెడ్డి, సురేందర్, బన్నీ, టింకు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'రన్ ఫర్ జీసస్'


మీర్‌పేటలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు

మీర్‌పేట: గుడ్ ఫ్రైడే సందర్భంగా శనివారం మీర్‌పేట, జిల్లెలగూడ, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట, బాలాపూర్ ప్రాంతాలలో క్రైస్తవ సోదరులు 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు డెబోరా స్నేహలత ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. క్రైస్తవం శాంతిని ప్రబోధిస్తుందన్నారు. పాస్టర్ జీ.ఎస్.రావుఇజక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెవ.డా.ఎడ్గార్ సాతులూరి, ఐక్య కాపరుల అధ్యక్షులు రెవ.డా.జోసెఫ్ ఇమ్మానుయేల్, కార్యదర్శి రెవ జాషువపాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన బీజేపీ శ్రేణులు


హుడాకాంప్లెక్స్: ప్రధాని సభకు తరలివెళ్తున్న సరూర్‌నగర్ బీజేపీ నాయకులు

కందుకూరు: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ప్రధాని మోదీ బహిరంగ సభకు మండలం నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు అనేగొని అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు. నల్లబోలు నర్సింహారెడ్డి, కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు కొంతం జంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్.భూమిరెడ్డి, యువమోర్చా నాయకులు సామల దయాకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు శ్రీరాములు, మల్లేశ్, నర్సింగ్‌రావు, రాములు, ఎడ్ల రవి, నరసింహ, రమేశ్ తదితరులు తరలివెళ్లారు.

హుడాకాంప్లెక్స్ నుంచి..
హుడాకాంప్లెక్స్: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని మోదీ సభకు శనివారం సరూర్‌నగర్ డివిజన్ బీజేపీ నాయకులు తరలివెళ్లారు. సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఆరుట్ల సురేశ్‌కుమార్, బీజేవైఎం నాయకులు సురేష్‌కుమార్, ఆకుల అంజన్‌కుమార్, నర్సింహారెడ్డి, సిద్దు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

మహేశ్వరం నుంచి..
మహేశ్వరం: ప్రధాని నరేంద్రమోదీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభకు మహేశ్వరం మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం తరలివెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసుకొని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ నాయకత్వంలో సభకు నాయకులు, బీజేపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు బస్వ పాపయ్య గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి అయిలయాదయ్య, రాష్ట్ర నాయకులు మాసారం చంద్రయ్య గౌడ్, జంగయ్య యాదవ్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు యాదిష్, నాగారం ఎంపీటీసీ కుండె వెంకటేష్, మండల బీజేపీ అధ్యక్షుడు మాధవచారి, మహేశ్వరం, తుమ్మలూరు, చిన్న తూప్ర ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, రామిరెడ్డి, అనితాకృష్ణ నాయక్ తదితరులు తరలివెళ్లారు.


కందుకూరు నుంచి బీజేపీ నాయకులు


మహేశ్వరం: మాణిక్యమ్మగూడ నుంచి..

ఉపాధ్యాయురాలి మృతి

ఇబ్రహీంపట్నం రూరల్: మానసిక ఇబ్బందులతో స్పృహతప్పి పడిపోయిన ఉపాధ్యాయురాలు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందింది. ఈ ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. యాచారం గ్రామానికి చెందిన కేశమోని వెంకటయ్యగౌడ్, లిక్కి సునీత(42) దంపతులు తుర్కయంజాల్‌లో నివసిస్తున్నారు. వీరు 2009లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. వివాహం అయిన ఏడాది నుంచే భర్త వేధింపులు మొదలయ్యాయి. రెండు రోజుల క్రితం భర్త ఆమెపై చేయి చేసుకున్నాడు. దీంతో ఆమె మానసికంగా ఇబ్బందులతో మృతి చెందిందని ఉపాధ్యాయురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హస్తినాపురం: తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని పకడ్బందీగా అమలు చేస్తోందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని భూపేశ్‌గుప్తానగర్ కాలనీలోని మసీద్‌లో ఆమె ముస్లింలకు ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్ కానుకలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ పాషా, డివిజన్ బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇబ్రహీం, జహంగీర్, రహీం, మజీద్ కమిటీ అధ్యక్షుడు హకీం, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శశి పాల్గొన్నారు.

సత్వర న్యాయం అందించాలి

హస్తినాపురం: నిరుపేదలకు సత్వర న్యాయం అందించేందుకు రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని హస్తినాపురం డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కంచర్ల శివారెడ్డి అన్నారు. రంగారెడ్డిజిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా భారీ మెజారీతో విజయం సాధించిన పట్లోళ్ల మాధవరెడ్డిని శివారెడ్డి శనివారం కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బొల్లంపల్లి రాజేశ్, వినోద్‌కుమార్, శివారెడ్డి, సుమన్, చందు, మధు, తదితరులు పాల్గొన్నారు.

రాత్రివేళ నిర్మాణం పనులు నిలిపివేయాలి


పాండురంగాచారి

హుడాకాంప్లెక్స్: నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పూట చేపడుతున్న పనులను వెంటనే ఆపాలని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాండురంగాచారి డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం సమీపంలో వాసవి కన్‌స్ట్రక్షన్స్ వారు అర్ధరాత్రి పూట నిర్మాణం పనులు చేపడుతున్నారని, రాత్రి 10.30 గంటలకు బ్లాస్టిక్ శబ్దం రావడంతో సమీప కృష్ణానగర్, భగత్‌సింగ్‌నగర్, శంకర్‌నగర్, డాక్టర్స్‌కాలనీ, ఇంద్రానగర్ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా ఇళ్లలో నుంచి బయటకు వచ్చి భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. రాత్రివేళ బ్లాస్టిక్ చేయడంతో ఇళ్ల పునాదులు, కిటికీల అద్దాలు, దర్వాజాలు, గోడలకు పగుళ్లు వచ్చాయని, వెంటనే వాసవి కన్‌స్ట్రక్షన్స్ వారు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా రాత్రి వేళల్లో పనులు చేయడంతో శబ్ద కాలుష్యం, దుమ్ము, దూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

భారీ పేలుడుకు పరుగులు తీసిన జనం

లింగోజిగూడ: భారీ స్థాయిలో అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపట్టిన ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పేలుడు పదార్థాలను వినియోగించి భూమిలోని బండరాళ్లను పేల్చింది. పేలుడు ధాటికి సమీప కాలనీల్లోని పలు ఇళ్ల గోడలు బీటలు వారడంతో పాటు రాళ్లు ఎగిరిపడి కిటికీ అద్దాలు పగిలాయి. ప్రజలు భయపడి పరుగులు తీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా పేలుళ్లకు పాల్పడిన నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సమీప కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ఓ నిర్మాణ సంస్థ భారీ స్థాయిలో అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపట్టింది. అయితే, భూమిలో నిర్మాణానికి అడ్డుగా ఉన్న బండరాళ్లను శుక్రవారం రాత్రి 10.30 కి పేలుడు పదార్థాలను ఉపయోగించి పేల్చారు. పేలుడు ధాటికి భూమి కంపించడంతో పాటు భారీ శబ్దం రావడంతో సమీపంలోని కృష్ణానగర్, జనప్రియ కాలనీ వాసులు ఉలిక్కిపడ్డారు. భయంతో ఇళ్ల నుంచి భయటకు పరుగు తీశారు. పేలుగు ధాటికి ఇంటి గోడలకు పగుళ్లు రావడంతో పాటు కిటికీలు ధ్వంసమయ్యాయని వారు వాపోతున్నారు. సదరు సంస్థపై చర్యలు తీసుకోవాలని శనివారం కృష్ణానగర్ కాలనీవాసులు ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆరోగ్య ధీమా

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


చెక్కులు అందజేస్తున్న సర్పంచ్ అనురాధ

ఇబ్రహీంపట్నం రూరల్: ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో నిరుపేదలకు ఆరోగ్య ధీమా లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌కు చెందిన రాఘవేందర్ అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్‌కు ఎమ్మెల్యే సిఫారసు చేయగా.. మంజూరైన రూ.24 వేల చెక్కును శనివారం లబ్ధిదారుడికి ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఒక వరమని, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలాంటి పథకం వారికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, మహేందర్, నగేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగయ్య, నాయకులు సుధాకర్‌గౌడ్, మహేందర్, రాజు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ
ఆమనగల్లు: మాడ్గుల మండల పరిధిలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన గడెల రాజు, శవ్వ లక్ష్మమ్మకు సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బట్టు అనురాధ, ఎంపీటీసీ సభ్యుడు బాధితులకు చెక్కులను అందజేశారు.